Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

బుధవారం, 11 సెప్టెంబర్ 2024

పేజీలు: 04


## పిచ్చికుక్క దాడిలో పదిమందికి గాయాలు

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10



మాచారెడ్డి మండలంలోని ఘన్ పూర్ గ్రామంలో మంగళవారం ఒకే గంటలో పిచ్చి కుక్క పదిమందిపై దాడి చేసింది. గ్రామానికి చెందిన కళావతి అనే మహిళ కిరాణా షాపు వెళుతుండగా ఆమెపై దాడి చేసింది. అక్షిత అనే బాలిక బయటకు వెళ్ళగా ఆమెపై కూడా దాడి చేయగా మండలంలోని మరో 8 మంది మందిపై కూడా దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. దీంతో వారు కుక్కను చంపేసినట్లు తెలిపారు.

## నిలకడగా ప్రవహిస్తున్న గోదావరి నది

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10



రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది నిలకడగా ప్రవహిస్తుంది. మంగళవారం గోదావరి నదికి ఎగువ ప్రాంతాలైనటువంటి మంజీరా, హరిద్ర, గోదావరి నదుల నుండి నీటి ప్రభావం నిమిత్తమాత్రంగా రావడంతో గోదావరి నది నిలకడగాని ప్రవహిస్తుంది. గత రెండు మూడు రోజుల నుండి వర్షాలు కూడా లేకపోవడంతో నది తర్వాత ప్రాంతాల నుండి వస్తున్న వరద నీరు గోదావరిలోకి చేరడంతో, దిగువ ప్రాంతమైనటువంటి ఎస్సారెస్పీలోకి వద్దనీరు వెళ్లడంతో గోదావరి నది జలకళ తోటే కనిపిస్తూ ఉంది.

## సిద్ధి రామేశ్వర ఆలయ హుండీ లెక్కింపు

బిక్కనూర్, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు సమర్పించిన కట్నం కానుకలను లెక్కించగా ఆరు లక్షల 80 వేల 683 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహన అధికారి పద్మ శ్రీధర్ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ విజయ రామారావు, ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అందే మహేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# జర్నలిస్టుపై దుర్భాషలాడిన వ్యక్తి పై ఫిర్యాదు చేసిన రిపోర్టర్.

◆ నిజాన్ని నిర్భయంగా రాసిన జర్నలిస్టులకు విలువ ఇదేనా?

◆ ఇలాంటి బెదిరింపులు పునరావతం కాకుండా చూసుకోవాలంటున్న జర్నలిస్టులు.

రాజంపేట, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట మండలంలోని సూర్య దిన పత్రిక లో పని చేస్తున్నటువంటి రాజంపేట మండల్ రిపోర్టర్ నరసింహులు పై ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి చరవాణిలో జర్నలిస్టు నరసింహులును నిన్ను, నీ పిల్లల్ని చంపేస్తానని బెదిరించడం జరిగింది. వివరాలలోకి వెళితే సూర్య దిన పత్రికలో ఈనెల 7న మెడికల్ 'వైద్యం పేరుతో నయా దందా' అనే శీర్షికను వ్రాసినందుకు గాను ఎల్లారెడ్డి పల్లి కి చెందిన వ్యక్తి తనకు సంబంధం లేకున్నా అదే రోజు పేపర్ లో వచ్చిన కథనాన్ని చూసి రాజంపేట సూర్య రిపోర్టర్ కి ఫోన్ చేసి మీ ఇంటికి వచ్చి నిన్ను, నీ భార్యను, నీ పిల్లలను చంపేస్తానని ఫోన్లో బెదిరించడం జరిగింది. పండగ రోజే కాబట్టి ఏమి స్పందించ కుండా సానుకూలంగా రిపోర్టర్ నరసింహులు ఉన్నారు. ఆయన ఫోన్లో మాట్లాడిన మరుసటి రోజు పోలీస్ స్టేషన్ వెళ్లి ఎస్ఐ పుష్పరాజ్ కి వివరించగా న్యాయం చేస్తానని జర్నలిస్టుకు చెప్పడం జరిగింది. ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేశారు. ఇప్పటికైనా నిజాన్ని నిర్భయంగా వెలికితిస్తున్నా జర్నలిస్ట్ లపై బెదిరింపులు పునరావృతం కాకుండా చూడాలని పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు.



మెడికల్, వైద్యం పేరుతో నయా దందా..

అనుభవం లేకున్నా వైద్యం... విచ్చలవిడిగా మెడికల్ షాపులు

ఈ నెల 7 న వచ్చిన కథనం.



Telangana State Police Department

Reception Centre Acknowledgement

Police Station : | District :
Acknowledgement Number :
Date & Time of Submission :
Applicant Name : | Service Name : Petition
Applicant Contact No : | Sub Service : Crime Related Petitions

Contact the Below Officers for any Assistance

| | Office Number | Mobile Number |
|---|---|---|
| SHO | [illegible] | |
| Circle Inspector | [illegible] | |

నిందితుడిపై కేసు నమోదు చేసిన యఫ్ఐఆర్..

# వృద్ధునికి ఆసరా అందించి ఆశ్రమంలో చేర్పించిన జర్నలిస్టులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి

సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణానికి చెందిన విట్టల్ అనే వృద్ధునికి ఎలాంటి ఆసరా లేకపోవడంతో మీడియాలో పనిచేసే నలుగురు జర్నలిస్టులు ముందుకు వచ్చి వృద్ధాశ్రమంలో చేర్పించారు. వివరాల్లోకి వెళ్తే బాన్సువాడ పట్టణంలోని గూడెం గల్లీ కి చెందిన వృద్ధుడు విట్టల్ అక్కడ ఇక్కడ ఆ పనులు ఈ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. ఇటీవల ఓ ప్రమాదంలో వృద్ధుని కాలుకు దెబ్బ తగిలింది.దీంతో నడవలేని పరిస్థితిలో ఉండగా, అటు కుటుంబ సభ్యులు, ఇటు ఎవరు పట్టించుకునేవారు లేకపోయారు. విషయం తెలుసుకున్న బాన్సువాడ పట్టణానికి చెందిన ఆయా మీడియాలలో పనిచేస్తున్న నలుగురు జర్నలిస్టులు ముందుకు వచ్చి కామారెడ్డి సమీపంలోని ఉగ్రవాయి వృద్ధాశ్రమంలో చేర్పించారు. పలువురు దాతలు ముందుకు వచ్చి, ఆర్థిక సాయం అందించారు. వృద్ధాశ్రమంలో చేరిపించిన జర్నలిస్టులను పలువురు అభినందించారు. వృద్ధునికి ఆసరా అందించి ఆశ్రమంలో చేర్పించిన జర్నలిస్టులు బాన్సువాడ పట్టణ సీఐ మున్నూరు కృష్ణ,ఈగ రాజిరెడ్డి,సెవెన్ హిల్స్ ఆస్పత్రి యాజమాన్యం ప్రవీణ్ రెడ్డి, నందిగామ శశికిరణ్ రెడ్డి, మంత్రి మనోజ్ కుమార్, జాడే గోపాల్, ఉడుగుల సంజీవ్, సందేశ్ (సాఫ్ట్వేర్), సప్తగిరి గణేష్ లు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించారు. వృద్ధాశ్రమంలో చేరిపించిన టీవీ9 మధుసూదన్ రెడ్డి, రాజ్ న్యూస్ రిపోర్టర్ కోటగిరి సతీష్, మన తెలంగాణ శ్రీనివాస్, వాస్తవం జిల్లా స్టాపర్ మారిశెట్టి హనుమాన్లు జర్నలిస్ట్ యువకులకు పలువురు అభినందించారు.

# ప్రకృతి పై గొడ్డలి వేటు....

- హాజీపూర్ అటవీ ప్రాంతంలో సుమారు 12 ఎకరాల్లో చెట్ల నరికి రాత్రికి రాత్రే ఆడవి మయం చేస్తున్న వైనం.
- తతంగం అంత అధికారుల కనుసైగాల్లోనే.... తాండవాసుల ఆరోపణలు





ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటూ, ప్రభుత్వం ఒకవైపు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తుంటే.., ఆ పర్యావరణాన్ని మట్టు పెడుతున్నారు కొంతమంది ప్రబుద్ధులు. ఏపుగా పెరిగిన చెట్లను నరికి నేలమట్టం చేస్తున్నారు. చెట్ల నరికివేతను కాపాడాల్సిన అధికారులే, తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో, పచ్చని చెట్లు కాస్త నేలకోరిగి పోతున్నాయి. ఎల్లారెడ్డి అటవీ రేంజ్ లోని బొల్లారం సెక్షన్ పరిధిలోని హాజీపూర్ బీట్‌లో అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. రాత్రి పూట ఆక్రమణలు అడవిలోని చెట్లు, పొదలను నరికి దర్జాగా కబ్జాకు పాల్పడుతున్నారు. మండలంలోని హాజీపూర్ తండాకు చెందిన కొందరు అటవీ ప్రాంతంలో గత వారం రోజుల నుంచి చెట్లను నరికేస్తున్నారు. దర్జాగా భూములను చదును చేసి పంటలను పండిస్తున్నారు. ఇంతజరుగుతున్నా అటవీ శాఖ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నట్లు వ్యవహరిస్తున్నారని తండవాసుల తో పాటు ప్రకృతి ప్రేమికులు ఆరోపిస్తున్నారు. కొంతమంది తమ స్వార్థం కోసం, ఆర్థిక అవసరాల కోసం అడవిలోని విలువైన వృక్ష సంపద నేలమట్టం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కబ్జాదారులు ముళ్లపొదలను తొలగించి అటవీ ప్రాంతాన్ని చదును చేసి పంటపొలాలుగా మార్చుకుంటున్నారు. గత ప్రభుత్వంలో పోడు పట్టాలు జారీ చేసిన తర్వాత తిరిగి అటవీ భూములు అక్రమణకు గురవుతున్నాయి. అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉన్నప్పటికీ కూడా ఇదంతా ఎందుకు జరుగుతుందో, బాధ్యులపై, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో, అని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల హస్తంతోనే ఆటవి ప్రాంతాన్ని నరికి వేస్తున్నారని, స్థానికులు తండవాసులు ఆరోపించారు. ఇప్పటికైనా అడవుల ఆక్రమణపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, సంబంధిత అధికారుల పై, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండు చేస్తున్నారు.

## బాధ్యులపై కటిన చర్యలు తీసుకుంటాం.

### ఎఫ్ ఆర్ వో ఓంకార్ నాయక్..

ఫారెస్ట్ రేంజ్ అధికారి ఓంకార్ మాట్లాడుతూ., ఆటవిని నరికింది వాస్తవమేనని, వెంటనే సమాచారం తెలుసుకొని అక్రమణకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి తమ సిబ్బందిని అప్రమత్తం చేశామని అన్నారు. అడవిని నరికిన అక్రమణదారులు ఎంత పెద్ద వారైనా వదిలి పెట్టమని వారిపై కేసు నమోదు చేస్తామని ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఓంకార్ నాయక్ అన్నారు. నష్టపరిహారాన్ని అంచనా వేయడానికి విచారణ చేపడుతున్నట్లు వారు తెలిపారు.

## అధికారుల తప్పిదంతో పది నెలలుగా ఆగిన వితంతు పింఛన్.

ఎడపల్లి, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్



అధికారుల తప్పిదంతో ఎడపల్లి మండలము లోని పోచారం గ్రామానికి చెందిన యువకుడు ఇస్తారి తన తల్లి తాడేం సాయమ్మ వితంతు పింఛన్ పది నెలలుగా ఆగడంతో మండల అధికారులతో వాగ్వాదానికి దిగి తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశాడు. మంగళవారం తాళం ఇస్తారి పత్రిక ముఖంగా తన గూడును వెల్లబోసుకున్నాడు. 10 నెలల క్రితం తండ్రి మరణించడంతో తల్లి తాడేం సాయమ్మ వితంతు పింఛను కోసం ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. కంప్యూటర్ ఆపరేటర్ తప్పిదంతో, ఆధార్ కార్డులు పోచారం గ్రామానికి బదులుగా, జానకంపేట పడిందని పింఛన్ రాకపోవడం పట్ల 8 నెలలుగా ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నానని గ్రామం పేరు తప్పు పడిందని,రోల్ బ్యాగ్ చేశామని మండల అధికారులు పదేపదే అదే మాటని చెప్పారని, ఇప్పుడు గట్టిగా నిలదీసేసరికి జాన్కంపేట్ గ్రామపంచాయతీలో పింఛన్ డబ్బులు పడ్డాయని, మూడు నెలలుగా తీసుకోకపోతే పింఛన్ ఆగిపోయిందని, చూసుకో పోవడం తన తప్పని అధికారులు అంటున్నారని, ఒక నెల సమయం పడుతుందని రోల్ బ్యాగ్ చేశామని ఎంపీడీవో శంకర్ నాయక్ తెలిపారు.

## హత్య కేసులో నిందితుడికి జ్యూడిషియల్ రిమాండ్

భిక్కనూర్, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్



మండలంలోని బాగిర్తిపల్లి గ్రామానికి చెందిన మంద లావణ్య అనే వివాహితను ఆమె సొంత మరిది మంద సురేష్ భూ తగాదాల వల్ల ఈనెల ఆరవ తేదీ శుక్రవారం పదునైన కత్తితో హత్య చేసిన విషయం తెలిసిందే, ఈ మేరకు నిందితుడు సురేష్ ను స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. అనంతరం సిఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ మహిళను హత్య చేసిన నిందితుడు సురేష్ ను అరెస్టు చేసి కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, కోర్టు ఆదేశాల మేరకు జ్యూడిషియల్ రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. హత్య కేసును చేదించిన ఎస్సై సాయి కుమార్ ను, పోలీస్ సిబ్బందిని సీఐ సంపత్ కుమార్ అభినందించారు.

## 72వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు.

### అనిమీయాతో బాధపడుతున్న వృద్ధురాలికి సకాలంలో రక్తం అందజేత.

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని న్యూరో వైద్యశాలలో అనీమియాతో వ్యాధితో బాధ పడుతున్న సరస్వతి (80) వృద్ధురాలికి అత్యాసరంగా రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు 74 సార్లు రక్తదానం చేయడం జరిగింది .ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ., ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తు న్నానని, రక్తదానం చేయడం వల్ల ఎలాంటి బలహీనతలు ఏర్పడడం జరగదని చాలామంది రక్తదానం చేయడానికి సంకోచించడం జరుగుతుందని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలన్నారు. ప్రపంచంలో వైద్యరంగంలో ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవత దృకృథంతో మంచి మనసుతో రక్తదాతలు ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేస్తేనే ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు. వారి యొక్క వివరాలను 9492 874006 నెంబర్కు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు డాక్టర్ పుట్ట అనిల్ కుమార్ సలహాదారులు వెంకటరమణ బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ నూర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందడం జరిగింది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం., మాదాపూర్ గ్రామానికీ చెందిన గోపాయి రాజు (40) ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయాడని ఎస్ఐ తెలిపారు. మృతుని తమ్ముడు ప్రవీణ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.



# చాకలి ఐలమ్మ చేసిన సేవలను గుర్తించాలి.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10



వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఐలమ్మ ధైర్య సాహసాలు చైతన్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ., మహిళా చైతన్యానికి ప్రత్యేకంగా నిలిచిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్ వసతి గృహం సంక్షేమ అధికారులు చక్రధారి సతీష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వర్ పల్లిలో వినాయక మండపం వద్ద భజనలు

బిక్కనూర్, సెప్టెంబర్ 10, సూర్య మెజర్ న్యూస్



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో హిందుస్థాన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద గ్రామానికి చెందిన హనుమాన్ భజన మండలి సభ్యులు సోమవారం రాత్రి నుండి మంగళవారం తెల్లవారుజాము వరకు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భజన మండలి అధ్యక్షుడు కందడి బాల్ రెడ్డి మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, నేటి తరం యువకులు సినిమా పాటలు పెట్టి డాన్సులు చేయడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సలహాదారుడు తక్కల్ల నర్సారెడ్డి, సభ్యులు నరేందర్ రెడ్డి, రామాంజనేయులు, పెరిక రాజు, రాజిరెడ్డి, రాజేందర్, హిందుస్థాన్ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సదాశివనగర్, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల(మర్కల్ )నందు కామర్స్, ఎకనామిక్స్, బోటనీ, తెలుగు, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టు లకు ఒక్కొక్క పోస్ట్ ఖాళీ గా ఉన్నాయని ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. ఆసక్తి, అర్హత కల్గిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవల్సిందిగా కోరారు . అభ్యర్థులు ఈనెల 12 న గురువారం ఉదయం 10గంటలకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో వచ్చి, డెమో మరియు ఇంటర్వ్యూ కి హాజరు కావల్సిందిగా కోరారు.




# ఘనంగా చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి.

ఎడపల్లి, సెప్టెంబర్ 10, సూర్య మెజర్ న్యూస్



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ కే శ్రీనివాస్ మాట్లాడుతూ., తెలంగాణ మహిళా శక్తి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతికగా నిలిచారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు, ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాలను సాధించే విధంగా యువత ముందుకెళ్లాలని కోరారు, ఎడపల్లి మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలనపై ధిక్కారస్వరాన్ని వినిపించిన వీరనారి చాకలి ఐలమ్మ ప్రతిఘటన తత్వం ఎల్లవేళల ఆదర్శమని ఆయన కొనియాడారు, ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పోల మల్కా రెడ్డి, గ్రామ పెద్దలు బంజ కామప్ప, మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, ఎల్లయ్య యాదవ్, గుంజరి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేపూరి కిషోర్, మండల రజక సంఘం అధ్యక్షులు దేఘ ముత్యం , ప్రధాన కార్యదర్శి మల్లెపూల శ్రీనివాస్, రజక సంఘం సభ్యులు భాస్కర్, నాగయ్య, సాయిలు, బాబయ్య, గంగశంకర్ ,అబ్బులు, మహిళలు పద్మ, లలిత, మండల రజక సోదర సోదరీమణులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మురికి కాలువ నిర్మాణానికి ఆటంకంగా ఉన్న బాత్ రూం

## తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఎస్సీ కాలనీ లో గల కమ్యూనిటీ హాల్ స్థలంలో ఓ వ్యక్తి అక్రమంగా నిర్మించిన బాత్ రూం, కాలనీలో చేపడుతున్న మురికి కాలువల నిర్మాణానికి ఆటంకంగా ఉందని, దానిని తొలగించి స్థానికులకు ఇబ్బందులు లేకుండా మురికి కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ కు కాలనీ వాసులు మూకుమ్మడిగా వెళ్లి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కాలనీలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని, చాలా కాలం తర్వాత కాలనీ పరిధిలో మురికి కాలువ మురికి కాలువ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని, మురికి కాలువ నిర్మాణ పనులకు ఉన్న వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా వారు అక్రమంగా నిర్మించిన వాటికి తొలగించి మోరీల నిర్మాణ పనులను యధావిధిగా చేపట్టాలని, స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. మురికి కాలువలు లేకపోవడంతో గ్రామ కమ్యూనిటీ హాల్ ముందు నీరు నిలిచి అస్తవ్యస్తంగా మారుతుందని, కమ్యూనిటీ హాల్ వెనకాల నుండి మోరి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనివాసులు భూమయ్య, గంగారం, బాల్ రాజ్, పోచయ్య, సాయిలు, రమేష్, రాజు, కిష్టయ్య, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకం

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10



మాచారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన వీర వనిత అని, సబ్బండ వర్గాల కోసం తన చివరి రక్తపు బొట్టు వరకు పోరాడిన గొప్ప ధీరవనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల రజక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై,బెల్ట్ ల పంపిణీ

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10



మండలంలోని చిన్నాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుప్పాల లక్ష్మి గంగారెడ్డి ఆర్థిక సహాయంతో విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జ్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బాలికల పాఠశాలలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా జరిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సావిత్రి, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ., నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి ఐలమ్మ అని, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిన విరనారి అని, ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళలు తమ సమస్యలపై పోరాడి సాధించుకోవాలని పేర్కొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ ప్రమీల, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ పుష్ప, ఉపాధ్యాయురాలు దేవిక, అనురాధ ఉపాధ్యాయినీలతో పాటు పాఠశాల కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## బీబీపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా దాసరి బాబు

బీబీపేట,సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10



మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దాసరి బాబు (సాక్షి విలేఖరి), ప్రధాన కార్యదర్శిగా కమ్మరి సింహం (111 మీడియా), ఉపాధ్యక్షుడిగా మంగలి రవి (నమస్తే తెలంగాణ), కోశాధికారిగా వడ్ల నవీన్ (సూర్య), సభ్యులుగా శ్యాగ రాజు, స్వామి, నాగరాజులను ఎన్నుకున్నారు.

## పత్తి పంటను పరిశీలించిన ఏ ఈ ఓ

సదాశివనగర్

సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని యాచారం గ్రామానికి చెందిన రైతుల పత్తి పంటను ఏఈఓ ప్రణీత పరిశీలించారు. అధిక వర్షాల వల్ల పత్తి పంట నీరు పట్టడం జరిగిందని అన్నారు. రైతులు 19:19:19 మరియు మైక్రో న్యూట్రియంట్స్ పిచికారీ చేయవలసిందిగా సూచించారు. రైతులు రత్ల సవాయి రామ్, మలోత్ లాల్ సింగ్, మోతిరం, రాథోడ్ అంబర్ సింగ్ పాల్గొన్నారు.



## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10



రాబోయే గణేష్ నిమజ్జన సందర్భాన్ని పురస్కరించుకొని పుష్కర ఘాట్ల వద్ద ఏర్పాట్లను ఎస్సై సాయన్న, ఎంపీఓ రఫీ హైమద్ లు పరిశీలించారు. మంగళవారం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది ఒడ్డున గల ఘాట్లను అధికారులు పరిశీలించారు. మండలంతో పాటు ఇతర గ్రామాల నుండి వచ్చే గణేష్ నిమజ్జనాలను శోభయాత్రకు సంబంధించి రోడ్లను పరిశీలించారు. గోదావరి నది ఒడ్డున నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జాలర్లను మరియు విద్యుత్ దీపాలను కూడా తో పటు సంబంధించిన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గోదావరి నదికి వచ్చే మార్గంలో రోడ్లపై గుంతలను కూడా పూచి వేయడం జరుగుతుందన్నారు. వీరి వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్, కరోబార్ సాజిద్, గ్రామ గణేష్ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## గణేష్ మండపంలో లలితా విష్ణు సహస్రనామం కార్యక్రమం..

### అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు.

రాజంపేట, ఆగస్టు 10, సూర్య మేజర్ న్యూస్



రాజంపేట మండల కేంద్రంలోని ఆటో యూనియన్ గణేష్ మండపంలో లలితా సహస్రనామం విష్ణు సహస్రనామం, తదితర పూజా కార్యక్రమాలలో మహిళలు పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ., గత 25 సంవత్సరాల నుండి గ్రామంలో గణనాధుని పెట్టి తొమ్మిది రోజులపాటు పూజలు చేస్తామని తెలిపారు.

## పోషకాహారం లోపం లేకుండా చర్యలు చేపట్టాలి

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10 : గర్భిణీ, బాలింతలకు, అంగన్వాడి చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా చర్యలు చేపట్టాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీలరాణి అన్నారు. రెంజల్ మండలంలోని కందకుర్తి అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషక ఆహార వారోత్సవాలు భాగంగా అంగన్వాడి కేంద్రాల్లోని గర్భిణీ, బాలింతలకు, అంగన్వాడి చిన్నారులకు పోషకహారాల విలువలను తెలియజేశారు. ప్రభుత్వం అందజేస్తున్నటువంటి అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పోషక ఆహారాలను తప్పనిసరిగా తీసుకోవాలని మరియు ఇంటి వద్ద కూడా ఆకు కూరగాయలను,పప్పు దినుసులను, పండ్లను కూడా తీసుకొని పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్ర పరిధిలోని గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీ,బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ లో క్రిమిలేయర్ అమలు చేయాలి.

### కిన్నెర సిద్దార్థ

సదాశివనగర్, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్

ఎస్సీ రిజర్వేషన్ లో క్రిమిలేయర్ ను అమలు చేయాలని దళిత వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్దార్థ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మోడెగాం గ్రామంలో ఆయన మాట్లాడుతూ., ఈ నెల సెప్టెంబర్ 1 న ఆదిలాబాద్ జిల్లాలో పాదయాత్ర ప్రారంభించారు. అక్టోబర్ 10 న గద్వాల్ జిల్లా అలంపూర్ పాదయాత్ర ముగిస్తుందని తెలంగాణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బి.సిలలో 6 లక్షలు, ఓ.సి ల లో 8 లక్షల ఆదాయం ఉంటే క్రిమిలేయర్ వర్తిస్తుంది. ఎస్సీ లలో ఎం.పిలు ఎమ్మెల్యే లు ఐఎఎస్, ఐపీఎస్ పిల్లలకు క్రిమిలేయర్ వర్తించడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక కుటుంబంలో ఒకరికే పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఎస్సీ ఒక కుటుంబం లో 4 ఉద్యోగలు ఉన్న క్రిమిలేయర్ వర్తిస్తలేదన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రిమిలేయర్ విదానంను వెంటనే అమలు చేయలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు లింగం, సదాశివనగర్ అద్యక్షుడు గౌడేల్లి గంగాధర్, దాసరి నర్సింలు.బాల్ రాజు , బాస్కర్, చిన్న బాలయ్య, గన్నారం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10



మండలంలోని కళ్యాపూర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ వెంకటేశ్వర గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు ఆలయంలో నెలకొల్పినటువంటి గణేశుకి పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని విగ్రహానికి దాతలు ముందుకు రావడం జరిగిందని అలాగే అన్నదాన కార్యక్రమానికి కూడా దాతలు ముందుకు రావడంతో వెంకటేశ్వర గణేష్ మండలి సభ్యులతో కలిసి మహా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ ప్రజల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ గణేష్ మండపాల నిర్వాకులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో గణనాథునికి

### ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం

కామారెడ్డి, సూర్య మెజార్ న్యూస్, సెప్టెంబర్ 10



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ గణనాథుని ఆధ్వర్యంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఇంజనీర్స్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాయతునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ జేఏసీ నాయకులు, అధికారులు, విద్యుత్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అన్నదాన కార్యక్రమం సుమారు 400 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు విద్యుత్ ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రమేష్ బాబు తో పాటు డి ఈ చక్రవర్తి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి

బీబీపేట్, సూర్య మెజార్ న్యూస్, సెప్టెంబర్ 10



బీబీపేట్ మండల కేంద్రంలో మంగళవారం నాడు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్ర రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.